ప్రతిపక్షం

www.prathipaksham.in

బుధవారం 15.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 205 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



వెస్టిండీస్‌తో రెండో టెస్టులో భారత్ విజయం 12



మల్లోజుల



దిలీప్ శర్మ

మల్లోజుల వేణుగోపాల్ కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో నిరుపేద కుటుంబంలో జన్మించారు. అన్న మల్లోజుల కోటేశ్వర రావు (కిషన్‌జీ)ను విప్లవ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మావోయిస్టు పార్టీలో చేరి అత్యంత కీలకంగా వ్యవహరించారు. 2011 నవంబరు 24న బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అన్న మల్లోజుల కోటేశ్వర రావు అలియాస్ కిషన్‌జీ మృతి చెందారు. తదనంతర పరిణామాల నేపథ్యంలో మావోయిస్ట్ కమాండర్ అయిన మల్లోజుల వేణుగోపాల్ భార్య తార కూడా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. ఆమె గడ్చిరోలి రీజియన్‌లో మోస్ట్ వాంటెడ్ నక్సల్స్ లిస్టులో కూడా ఉన్నారు. మల్లోజుల వేణుగోపాల్ పూర్వ పీపుల్‌స్‌వార్ గ్రూపులో భూపతి, సోనూ, మాస్టర్, అభయ్ వంటి పేర్లతో పని చేశారు.

అడవిని వీడిన మల్లోజుల

గడ్చిరోలి పోలీసులకు లొంగుబాటు

ఆయుధాలతో 60 మంది సరెండర్

- ఇందులో మావోయిస్టు ముఖ్య నేతలు!
- ధ్రువీకరించిన ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి
- మావోయిస్టు పార్టీ చరిత్రలో సంచలనం
- కీలక విప్లవ పార్టీకి భారీ ఎదురు దెబ్బ
- కొన్నాళ్లుగా పార్టీలో కొనసాగిన తర్జనభర్జన
- లొంగుబాటును వ్యతిరేకించిన హిడ్మా, దేవ్ జీ
- లేఖలతో వివరించేందుకు యత్నించిన అభయ్
- వాటికి సమ్మతించని పార్టీ ఉన్నతస్థాయి కమిటీ
- పోరుబాట వీడబోమని కూడా స్పష్టీకరణ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, కరీంనగర్ బ్యూరో

గడ్చిరోలి (మహారాష్ట్ర), రాయపుర (ఛత్తీస్ గఢ్) అక్టోబర్ 14: మావోయిస్టు పార్టీ చరిత్రలో సరికొత్త సంచలనం చోటుచేసుకుంది. సీపీఐ (మావోయిస్టు) పొలిట్ బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ అలియాస్ సోను మహారాష్ట్ర గడ్చిరోలిలో మంగళవారం నాడు ఆయుధాలను వదిలిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ధ్రువీకరించారు. ఆయనతో పాటు మరో 60 మావోయిస్టు పార్టీ సభ్యులు కూడా అస్త్ర సన్యాసం చేపారు. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా పోలీసులు, భద్రతా బలగాలు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ కగార్' ఇప్పటికే తీవ్ర రూపం దాల్చింది. వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ తాము ఆయుధాలు వదిలి పెట్టేందుకు సిద్ధమని ప్రతికా ప్రకటన చేశారు. ఆయన నిర్ణయానికి ఛత్తీస్‌గఢ్ సహా దేశంలోని ఇతర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల కేడర్లు కూడా మద్దతు తెలిపాయి. దీంతో మల్లోజుల

..:: మిగతా 2లో



సుప్రీంకోర్టుకు 'కోటా' పంచాయితీ

సర్కార్ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు

- 50 శాతం పరిమితి రాజ్యాంగంలో లేదు
- అత్యున్నత న్యాయస్థానం సూచన మాత్రమే
- బీసీ కోటా కోసం 'ట్రిపుల్ టెస్ట్' పూర్తి చేశాం
- సమగ్రంగా, శాస్త్రీయంగా అధ్యయనం జరిపాం
- శాసనసభ, మండలిలో ఏకగ్రీవంగా ఆమోదించాం
- ఆ తరువాతే జీఓ నంబరు 9 జారీ చేశాం
- 'రిజర్వేషన్' పెంపునకు పూర్తి అవకాశం ఉంది
- హైకోర్టు స్టే ఎత్తేసి, 42 శాతం కోటాకు అనుమతించండి
- పిటిషన్ లో విన్నవించిన తెలంగాణ ప్రభుత్వం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 14 : స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశం తిరిగి సుప్రీంకోర్టుకు చేరింది. రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 9పై రాష్ట్ర హైకోర్టు ఈ నెల 9న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం సోమవారం నాడు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి ఉండాలని రాజ్యాంగంలో ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం చేసింది. 50 శాతం పరిమితి అనేది సుప్రీంకోర్టు మార్గదర్శకంగా మాత్రమే పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసింది. అయితే, కొన్ని ప్రత్యేక సందర్భాలలో రిజర్వేషన్లు అంతకుమించి ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు 'ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా', 'జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులలో స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం తమ పిటిషన్ లో పేర్కొంది. బీసీ రిజర్వేషన్ అమలు కోసం అవసరమైన ట్రిపుల్ టెస్ట్ ప్రక్రియను కూడా పాటించినట్లు తెలిపింది. గతంలో మహారాష్ట్రలో జరిగిన 'వికాస్ కిషన్‌రావ్ గవ్లీ' కేసులో సుప్రీంకోర్టు ఈ విధానాన్ని స్పష్టంగా వివరించిందని పిటిషన్‌లో ప్రస్తావించారు. బీసీలకు

..:: మిగతా 2లో



బిహార్ ఆర్జేడీ టిక్కెట్లలో గందరగోళం

అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్ లో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్ మహాఘట్ బంధన్ పార్టీల మధ్య సీట్ల పంపకంపై మల్లగుల్లాలు పడుతున్నారు.

11



'తాలిబాన్ మంత్రి'కి స్వాగతం సిగ్గుచేటు

అఫ్గానిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ భారత పర్యటన సందర్భంగా ఆయనకు లభించిన ఆదరణపై బాలీవుడ్ గేయరచయిత జావెద్ అఖ్తర్ అసహనం వ్యక్తంచేశారు.

11



ముంచుకొస్తున్న మరో మహమ్మారి

కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ 'ఇన్ ఫ్లూయెంజా' మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది.

11



'పూరణ్' ఆత్మహత్య దళితులందరి సమస్య


హర్యానా కేడర్ కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరణ్ కుమార్ మృతి ఒక కుటుంబానికి సంబంధించినది కాదని, దళితులందరికీ చెందినదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు.

11

జాగృతి ఉపాధ్యాయ సంఘం?

- కవిత మదిలో మెదులుతున్న ఆలోచన
- ప్రస్తుత సంఘాలు పోరాట పంథా వీడాయి
- ఫలితంగా అనేక సమస్యలు పెండింగులోనే
- ఉపాధ్యాయులలో కొనసాగుతున్న చర్చ
- పోరాట స్ఫూర్తి అండగా ఉంటే మేలని ఆకాంక్ష

చిటుకుల మైసారెడ్డి



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, అక్టోబర్ 14: ఉపాధ్యాయులలో ఓ చర్చ నడుస్తోంది. అనేక ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ, ఏ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ గతంలో మాదిరిగా పోరాట స్ఫూర్తి దెబ్బతిన్నది. గత ప్రభుత్వ హయాంలో పీఆర్సీ ఇచ్చినా, జీతాలు సరియైన సమయానికి ఇవ్వలేదనే భావనతో గత ప్రభుత్వాన్ని కసితో ఓడించిన ఉపాధ్యాయులు ప్రస్తుత ప్రభుత్వంలోనూ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్నికలప్పుడే ఉపాధ్యాయులు తమ ఓటు ద్వారా ప్రభావం చూపుతున్నారు తప్ప ఐదేళ్ల కాలం హరించుక పోతున్నది అనే భావన సగటు ఉపాధ్యాయుని లో మెదులుతున్నది. పాఠశాలకు వచ్చే ప్రతి ఉపాధ్యాయ సంఘానికి మొహమాటానికి సభ్యత్వాన్ని రాస్తున్న ఉపాధ్యాయులు అనేకులు, ఏ సంఘాన్ని ఏమంటే ఏమైతదో, మనకెందుకులే అంటూ వచ్చిన ప్రతి సంఘానికి రసీదు చింపుతూ పోతున్నరు. మరి, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాలని ప్రశ్నించలేవా? ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించలేవా ? అనే ప్రశ్నలు

..:: మిగతా 2లో



ప్రతిష్టాత్మకంగా విద్యారంగ ప్రగతి

- ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది
- ప్రతి విద్యార్థి తప్పనిసరిగా బడిలో ఉండాలి
- కలెక్టర్లు, డీఈఓలు, సీరియస్ గా తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 'బెస్ట్ అవైలబుల్ స్కీం' మీద విస్తృత సమీక్ష

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 14 : ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మంగా తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం నాడు ఆయన అంబేద్కర్ సచివాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే 'బెస్ట్ అవైలబుల్ స్కీం' ప్రగతిని సమీక్షించారు. ఈ స్కీం కింద నిధులకు సంబంధించిన ఒప్పందం పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్యన జరిగిందని, ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా

..:: మిగతా 2లో

మా కోరిక న్యాయబద్ధమైనది



- రాష్ట్ర హైకోర్టు తీర్పు బాధాకరం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- సుప్రీం న్యాయవాది సింఘ్వీతో భేటీ
- గట్టి వాదనలు వినిపించాలని వినతి
- 42 శాతం రిజర్వేషన్ సాధించాలని సూచన

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిందని,

..:: మిగతా 2లో

'దేవాదుల'ను పూర్తి చేసి తీరుతాం

- ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
- ఉత్తర తెలంగాణాను సస్యశ్యామలం చేస్తాం
- నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, అక్టోబర్ 14 : 'జె.చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు' పూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తద్వారా ఉత్తర తెలంగాణాను సస్యశ్యామలం చేయడమే తమ ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం పురోగతిపై మంగళవారం రోజున అంబేద్కర్ సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు నాగరాజు,యశస్వినీ రెడ్డి, సత్యనారాయణ రావు, పల్లా

..:: మిగతా 2లో



రాజస్థాన్ లో 20 మంది సజీవ దహనం

- జైసల్మేర్ సమీపంలో ప్రయివేటు బస్సు దగ్ధం
- ముందు పొగ, క్షణాలలోనే వ్యాపించిన మంటలు
- ఊపిరాడక బస్సులోనే కాలిపోయిన ప్రయాణికులు
- ప్రమాదానికి కారణాలు తెలియదన్న అధికారులు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

జైపూర్, అక్టోబర్ 14 : రాజస్థాన్ లోని జైసల్మేర్‌లో ఘోరం జరిగింది. ఓ ప్రయివేట్ బస్సు ఘోర అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 20 మంది సజీవ దహనం కాగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు వెళ్తున్న బస్సు వార్ మ్యూజియం సమీపంలో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో బస్సులో 50 కి మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా

..:: మిగతా 2లో